# BASIC BIBLE COURSE

**by Ira Y. Rice Jr**

## క్రైస్తవులు పాతనిబంధనను బట్టి పాలించబడరు - 1

## Chtistions are not Governed by the Old Testament-1

## 4వ పాఠము

**పరిచయము: బైబిలు యొక్క ప్రతి పేజీలోను మానవుని యెడల దేవుని చిత్తము వ్రాయబడియున్నదని కొందరు అపార్థము చేసికొంటారు. అదే నిజమైతే, "సత్యవాక్యమును సరిగ విభజించుటకు జాగ్రత్తపడుము" అని పౌలు తిమోతికి చేసిన ఉపదేశము అవసరము (2 తిమో 2:15). బైబిలు అంతయు దేవుని వాక్యమే. అయితే మానవులందరికీ దేవుని వాక్యమంతయు వర్తించదు.**

3వ పాఠములో ఈలోకం ఆరంభమైన నాటినుండి మానవుల యెడల దేవునికి గల చిత్తాన్ని తెలియజేయు మూడు గొప్ప యుగములను మనము గుర్తించగలిగాము. అవి పితరుల యుగము, యూదుల యుగము మరియు క్రైస్తవ యుగము. మోషే కాలముకు ముందియ్యబడిన ఆజ్ఞలు ఆ కాలమునాటి వ్యక్తులకు కుటుంబ యాజమానలకు మాత్రమే వర్తించెనని మనము చూచాము. (ఉదా : ఓడను నిర్మించమని నోవహుకు మాత్రమే ఆజ్ఞాపింపబడెను గాని ఇంకొకనికి కాదు).

పితరుల యుగము అంతమయ్యేసరికి (ఆదాము నుండి మోషేవరకు ఆది ఇంచుమించు 2500 సం॥లు) దేవుని ఒక జనాంగమును తన స్వకీయ జనముగా చేసికొని వారికి ఒక ధర్మశాస్త్రము యోహోవా ధర్మశాస్త్రము నిచ్చెను. ఆ జనాంగము ఇశ్రాయేలీయులు. ఈ ధర్మశాస్త్రము యోహోవా ధర్మశాస్త్రము నిచ్చెను ఆ జనాంగము ఇశ్రాయేలీయులు. ఈ ధర్మశాస్త్రము యోహోవా ధర్మశాస్త్రము, మోషే ధర్మశాస్త్రము అని పిలువబడు చుండినను అది ఇశ్రాయేలీయుల తండ్రులకు ఇయ్యబడలేదు (ద్వితీ 5:3). సరిగదా ఆది అన్యజనాంగములకును వర్తించలేదు (రోమా 2:14). అయితే అది "దాసుల గృహమైన అన్యజనాంగములకును వర్తించలేదు (రోమా 2:14). అయితే అది "దాసుల గృహమైన ఐగుప్తుదేశము నుండి వెలుపలికి రప్పింపబడిన" ఇశ్రాయేలీయులకు ఈయబడెను. (నిర్గమ 20:2; ద్వితీ 5:14).

అటు తరువాత 1500 సం॥ల మట్టుకు దేవుడు వ్యక్తులతోను కుటుంబములతోను సంప్రదించక, ఒక జనాంగముగా చేయబడిన ఇశ్రాయేలీయులతో సంప్రదించాడు. అప్పుడు యేసు ధర్మశాస్త్రమును కొట్టివేయుటకు గాక, నెరవేర్చుటకు వచ్చెను (మత్తయి 5:17,18). ఆది నెరవేర్చబడే వరకు ఈ ధర్మశాస్త్రము గతించిపోదు. చేయుటకు వచ్చిన పనినంతటిని యేసు పూర్తిగ నెరవేర్చెను (యోహాను 17:4).ఆయన ధర్మశాస్త్రమును నెరవేర్చుటకు వచ్చాడు గనుక దానినాయన నెవవేర్చెను. అది నెరవేర్చ బడినది గనుక



ఆ ధర్మశాస్త్రము క్రీస్తుతో కూడ సిలువకు మేకులతో కొట్టివేయబడెననే సంగతిని ఈ పాఠములో నేర్చుకోబోవుచున్నాము.

ఈవిధంగా క్రొత్తనిబంధన లేక ధర్మశాస్త్రము లేక ఒడంబడిక 53 రోజుల తర్వాత అమలులోనికి వచ్చుటకు దారితీసెను. అది పెంతెకొస్తు దినము (అపొ.కా. 2). అయితే క్రొత్తనిబంధన యేమైనను ఇంకను అమలులో యున్నదో లేదో తెలిసికొనుట మంచిది. సహృదయులైన అనేకులు పాతనిబంధనకు క్రొత్తనిబంధన కలుపబడెనని, క్రైస్తవులు ఈరెండు ధర్మశాస్త్రముల వలన పాలింపబడుచున్నామని తలంచెదరు. అట్టి ఏర్పాటు వలన అంతులేని స్వవిరుద్ధ సంగతులు యేర్పడును. ఏలయనగా ఈరెండు నిబంధనలు ఒకే సంగతులను కోరుటలేదు. దేవుడు మోషే ద్వారా యిచ్చిన ధర్మశాస్త్రము (పాతనిబంధన) కేవలం ఇశ్రాయేలీయులకే ఇయ్యబడెనని, క్రైస్తవులు ఇప్పుడు ఒక క్రొత్త ధర్మశాస్త్రము క్రింద ఉన్నారని గ్రహించుకోవగలిగితే పైపైన కనబడు స్వవిరుద్ధ సంగతులు మాయమగును.

**I. లూకా 5:36-39 యేసుక్రొత్తనింధన యొక్క ప్రాధమిక సూత్రములను వివరించెను :**

1. "ఎవడును పాతబట్టకు క్రొత్తగుడ్డ మాసికవేయడు"అని ఆయన చెప్పెను (36వ). ఆయన రెండు కారణాలను చూపించెను : వేసినయెడల క్రొత్తది పాత దాని చింపివేయును, క్రొత్తదానిలో నుండి తీసిన ముక్క పాతదానితో కలియదు.
2. "ఎవడును పాత తితుత్తలో క్రొత్త ద్రాక్షారసము పోయడు" (37వ). ఆయన రెండు కారణములను చూపించెను. పోసిన యెడల క్రొత్త ద్రాక్షారసము తితుత్తలను పిగుల్చును రసము కారిపోవును. తిత్తులును పాడగును.
3. అయితే క్రొత్త ద్రాక్షారసము క్రొత్త తిత్తులో పోయవలెను (38వ).

   **గమనిక :** ఈ లేఖన భాగము రెండు నిబంధనలు, గూర్చి అనగాపాత, క్రొత్త నిబంధనలను గూర్చి చెప్పబడియున్నది. ఈరెండు నిబంధనలను మిళతము చేయరాదని యేసు తన శిష్యులకు బోధించెను. 39వ వచనము యూదులకు వర్తించును. వారు పాతనిబంధనను లోతుగా సేవించియుండిరి. అందువలన వారు వెంటనే క్రొత్తద్రాక్షారసము (క్రొత్తనిబంధనే) కావాలని కోరుకోలేదు. ఏలయనగా వారు పాతదే (పాతనిబంధనే) మంచిదన్నారు. శరీర సంబంధమైన ఇశ్రాయేలీయులు అందరూ క్రొత్తనిబంధనను అంగీకరించలేదని రికార్డు వలన మనకు తెలియును, వారు పాతదే మంచిదన్నారు. అదే మాట వారింకను చెప్పుచున్నారు.

**II. రోమా 7:1-7: పౌలు ఇక్కడ శరీర సంబంధమైన వివాహమును మనము ఆత్మీయముగా మోషే ధర్మశాస్త్రానికో లేక క్రీస్తు ధర్మశాస్త్రానికో వివాహము చేయబడుటను సూచించుచున్నారు :**

1. ఒకడు బ్రదికి యున్నంతకాలమే వివాహ సంబంధమైన ధర్మశాస్త్రము అతని మీద ప్రభుత్వపుచేయును (1వ) భర్త గల స్త్రీ , భర్త బ్రదికి యున్నంతవరకే ధర్మశాస్త్రము వలన అతనికి బద్ధురాలు (2వ). అయితే భర్త చనిపోయెన యెడలధర్మశాస్త్రము నుండి ఆమె విడుదల పొందెను. గనుక వేరొక పురుషునికి వివాహముచేసికొనినను వ్యభిచారిణి కాకపోవును (3వ)
2. మనము దేవునికొరకు ఫలమును ఫలించునట్లు (ఆత్మలను సంపాదించనట్లు మృతులలో నుండి లేపబడిన క్రీస్తు అను వేరొకని చేరుటకై మీరును ఆయన శరీరము ద్వారా ధర్మశాస్త్రము విషయమై మృతులైతిరి (4వ). మనము ధర్మశాస్త్రము నుండి విడుదల పొందితిమి (6వ).

**గమనిక :** ఏ ధర్మశాస్త్రము ? ఆశింపవద్దని చెప్పిన ధర్మశాస్త్రము (7వ). నిర్గమకాండము 20వ అధ్యాయమును చదువుము. మోషే ద్వారా ఇయ్యబడిన పదియాజ్ఞలు చట్టము. ఆశింపవద్దని ఆజ్ఞాపించినట్లు కనుగొనగలవు (నిర్గమ 20:17). గనుక రోమా 7:1–7 చెప్పుచున్న ధర్మశాస్త్రము యిది. దాని విషయమై మనము మృతులమైతిమి, దాని నుండి విడుదల పొందితిమి.

III. రెండవకొరింధీ 3వ అధ్యాయములో క్రీస్తులో మనకున్న స్వాతంత్ర్యమునకును, అంతకుముందున్న దానికిని తారతమ్యము చూపించెను.

1. పౌలు కొరిందులోని క్రైస్తవులను ఇట్లు ప్రశ్నించెను : “కొందరికి కావసినట్లు మీ యొద్దకైనను, మీ యొద్దనుండి యైనను సిఫారసు పత్రికలు మాకు అవుసరమా?” అని చెప్పి, మా హృదయముల మీద వ్రాయబడి యుండి, మనుష్యులందరు తెలిసికొనుచు చదువుకొనుచున్న మా పత్రిక మీరే కారా ? ” యని అతడు హర్షించాడు (2 కొరింధీ 3:1,2). పౌలు తిమోతీల చేత పరిచర్య చేయబడిన వారై కొరింధీయులు రాతి పలకలమీద గాని, సిరాతోగాని వ్రాయబడక మెత్తని హృదయములు అను పలకమీద జీవముగల దేవుని ఆత్మతో వ్రాయబడిన క్రీస్తు పత్రికయ …యుండిరి (3వ) కొరింధీయులు దేవుని ఆత్మతో వ్రాయబడిన వారనుటలో వారు రాతిపలకల మీద వ్రాయబడిన ధర్మశాస్త్రము నుండి స్వాతంత్ర్యమును పొందిన వారని రుజువగుచున్నది. “ప్రభువే ఆత్మ, ప్రభువు యొక్క ఆత్మ ఎక్కడ ఉండునో, అక్కడ స్వాతంత్ర్యముండును”నని 17వ వచనముచెప్పుచున్నది. కొరింధీయులు రాతి పలకలమీద గాని సిరాతో గాన వ్రాయబడక మెత్తని హృదయములు అను పలకలమీద వ్రాయబడిరని చెప్పుటలో వారిని ఇశ్రాయేలు సంతతి నుండి వేరైన వారని చెప్పుచున్నాడు. సీనాయి కొండమీద దేవుడు మోషేతో మాటలాడుట చాలించిన తరువాత ఆయన తన శాసనములు గల రెండు రాతిపలకలను మోషేకిచ్చెను. అవి దేవుని వ్రేలితో వ్రాయబడిన రాతిపలకలు (నిర్గమ 31:18).

2. కొరింధీలోని క్రైస్తవులు రాతిపలకల మీద గాక హృదయమను మెత్తని పలకలమీద వ్రాయబడిన వారైనను, తమంతటతామే సమర్ధులమని గాక, వారి సామర్థ్యము దేవుని యెడల మాకిట్టి నమ్మకము కలదు” అని పౌలు చెప్పెను (4వ) “మా సామర్ధ్యము దేవుని వలనే కలిగియున్నది” (5వ).

3. “ ఆయనే మమ్మును క్రొత్తనిబంధనకు పరిచారకులమవుటకు మాకు సామర్థ్యము అప్పగించి యున్నాడ” పౌలు చెప్పెను (6వ). ఈ పరిచర్య అక్షరమునకు (అనగా సీనాయి నుండి వచ్చిన ధర్మశాస్త్రమునకు) కాదు. ఏలయనగా అక్షరము చంపును (6వ). గాని ఈ పరిచర్య ఆత్మకే (అనగా క్రొత్తనిబంధనకే) ఏలయనగా ఆత్మ జీవింపజేయును (6వ). చంపే అక్షరము మరణ కారణమగు పరిచర్యయని పౌలు చెప్పెను. ఆది రాళ్ల మీద చెక్కబడెను (7వ).

4. ఆది రాళ్లమీద చెక్కబడి అక్షరములకు సంబంధించినదైనను మహిమతో కూడిన దాయెను అని పౌలు చెప్పెను (8వ) (నిర్గమ 34:29–35తో పోల్చి చూడుము). ఈమహిమ (అనగా రాతిపలకల మీద వ్రాయబడిన మహిమ) తగ్గిపోవునది.

5. ఇట్లుండగా ఆత్మ సంబంధమైన పరిచర్య యెంతో మహిమ గలది.

6. మరణకారణమగు అక్షరము, మరణకారణమగు పరిచర్యయని పౌలు చెప్పిన తరువాత దానిని శిక్షవిధికి కారణమగు పరిచర్యయను పౌలు పాతనిబంధనను గూర్చి చెప్పచున్నాడు (9వ) అందువలన రాతిపలకలమీద చెక్కబడిన పదియాజ్ఞల ధర్మశాస్త్రము శిక్షావిధికి కాలణమగు పరిచర్యయాయెను. శక్షావిధికి కారణమగు పరిచర్య మహిమగలది (19వ). అయితే నీతికి కారణమగు పరిచర్య (అనగా క్రొత్తనిబంధన, ఆత్మకు పరిచారకులు వగయిరా) వలన యెంతో అధికమైన మహిమకలదగును (9వ).



7. అత్యధిక మహిమ దీనికుండుట వలన ఇంతకుమునుపు మహిమ గలదిగా చేయబడినది ఈ విషయములో మహిమ లేనిదాయెను (9వ)

**గమనిక :** ఉదాహరణకు రాత్రివేళ చంద్రుడు నిజంగానే మహిమతో కనబడును అయితే ఉదయకాలము సూర్యుదుదయించగానే, చంద్రకాంతి సూర్యకాంతి యొక్క అత్యధికమైన తేజస్సుతో మాటుమాయమగును. అట్లే అత్యంత మహిమ గల క్రొత్త నిబంధనవచ్చువరకు, పాతనిబంధన మహిమ గలది ఆయెను.

8. తగ్గపోవునదే (అనగా పాతనిబంధనయే) మహిమగలదై యుండినను, నిలుచునది (అనగా క్రొత్తనిబంధన) మరి యెక్కువ మహిమగలదై యుండును గదా (11వ).

9. పాతనిబంధన చదువువారికి ఒక ముసుకు నిలిచియున్నది (13,14వ).

10. అందువలన వారి హృదయములు కఠినమాయెను.

11. అయితే పాతనిబంధన క్రీస్తునందు కొట్టివేయబడెను (14వ)

12. అయితే ఇశ్రాయేలీయుల హృదయము ప్రభువైపు ఎప్పుడు తిరుగునో అప్పుడు ముసుకు తీసివేయబడును (15వ).

**ముగింపు :** ఇశ్రాయేలీయుల పాతనిబంధనను చదువుచు యున్నంతకాలము వారి హృదయము ప్రభువైపు తిరుగలేదు. ఇశ్రాయేలీయుల యెడల యేది సత్యమే అది అందరి యెడల సత్యమే, ఏలయనగా దేవుడు పక్షపాతికాడు (రోమా 2:11).

**గమనిక :** 2 కొరింధీ 3వ అధ్యాయమును చదువుట వలన మనం యేమి నేర్చుకొన్నాము? దేవుడు పాత క్రొత్త నిబంధనలు వ్రాయుటలో వ్యత్యాసమున్నది.

IV. గలతీ 4–6 వ అధ్యాయము వరకు :

1. వారసుడు అన్నిటికి కర్తమైయున్నను. బాలుడైనంత కాలము అతనికిని దాసునికిని ఏ భేదములేదు (4:1). సంరక్షకుల యొక్కయు గృహ నిర్వాహకుల యొక్కయు అధీనములో ఉండును (2వ).

2. దేవుని బిడ్డలైన ఇశ్రాయేలీయుల పాత ధర్మశాస్త్రము క్రింద బానిసలై యుండిరి (3–5). క్రీస్తు ధర్మశాస్త్రము క్రింద జన్మించి ధర్మశాస్త్రమునకు లోబడిన వారిని విమోచించెను (4–5వ). విమోచింపబడిన వస్తువు ఇకబంధింప బడియుండదు.

3. ధర్మశాస్త్రము క్రిందనున్న వారు విమోచింపబడిరి గనుక వారు కుమారత్వమును పొందియున్నారు (5వ). మనమాయన కుమారులము గనుక దేవుడు తన ఆత్మను మన హృదయములలోనికి పంపెను (6వ). కాబట్టి మనమిక దాసులము గాక, కుమారులమే (7వ) కుమారుడవైతే క్రీస్తుద్వారా దేవుని వారసుడవు (7వ).

4. క్రైస్తవులైయుండి మోషే ధర్మశాస్త్రము ననుసరించువారు బలహీనమైనవియు, నిష్

ప్రయోజనమైనవియునైన మూల పాఠముల తట్టు మరల తిరిగినవారు (9వ) వారు మునుపటివలె దాసులైయుండగోరుదురు (9వ). వారు దినములను, మాసములను ఉత్సవకాలములను, సంవత్సరములను ఆచరింతురు (10వ). పౌలు వారి విషయమైపడిన కష్టము వ్యర్థమైపోవునేమో యాని భయపడెను (11వ).

5. ధర్మశాస్త్రమునకు లోబడి యుండగోరువారు అబ్రాహాము యొక్క ఇద్దరు కుమారులను గూర్చి ధర్మశాస్త్రము చెప్పునది వినవలెనని పౌలుకోరుచున్నాడు (21-22). ఒక కుమారుడు హాగరు అనుదాని వలన పుట్టెను (22వ) (ఆదా.కా. 16:15). మరొక కుమారుడు స్వతంత్రురాలి వలన, శారా వలన కలిగెను (22వ) (ఆది 21:2). దాసి వలన పుట్టిటనవాడు శరీర ప్రకారము పుట్టెను (23వ). స్వతంత్రురాలి వలనపుట్టినవాడు వాగ్దానప్రకారము పుట్టెను (23వ). ఈ సంగతులు అలంకారరీతిగా రెండు నిబంధనలను గూర్చి చెప్పబడెను (24వ) సీనాయి కొండ సంబంధమైనది దాస్యములో యుండుటకు పిల్లలను కనును. పౌలు కాలములో అది యెరూషలేమని (ఇశ్రాయేలీయులు) చెప్పబడెను. అది దాని పిల్లలతో కూడ దాస్యమందున్నది. యిది పాతనిబంధన (25వ). అయితే పైనున్న యెరూషలేము స్వతంత్రముగా నున్నది (26వ).

**గమనిక :** హెబ్రీ 12:22 లో పిలువబడిన పరలోకపు యెరూషలేమును గూర్చి యిక్కడ చెప్పబడినది. అదే సంఘము. ఈ రెండవ యెరూషలేము క్రైస్తవులకు తల్లి, ఆమె శారావలె స్వతంత్రురాలు. గనుక ఇస్సాకువలె మనము వాగ్దానమును బట్టికాదు.

“దాసిని, దాని కుమారుని వెళ్లగొట్టుమని’8 లేఖనము చెప్పుచున్నది. అనగా మోషే ధర్మశాస్త్రమును, ఇశ్రాయేలీయులను వెళ్లగొట్టుము, ఏలయనగా దాసి కుమారుడు (ఇశ్రాయేలు) స్వతంత్రురాలి కుమారునితో (క్రైస్తవులతో) పాటు వారసుడై యుండడు (30వ). సహోదరులారా మనము (క్రైస్తవులము) స్వతంత్రురాలి కుమారులమే గాని దాసి కుమారులము (మోషే ధర్మశాస్త్రము వారము ) కాము (31వ).

6. గనుక క్రైస్తవులు ఈ స్వాతంత్ర్యమందు స్థిరముగా నిలిచి మరల దాస్యమను కాడి (పాతనిబంధన) క్రింద చిక్కుకొనకూడదు (గలతీ 5:1). మనము ధర్మశాస్త్రమును కొంత ఆచరించిన యెడల (ఉదా: సున్నతి పొందుట), మనము దానిని యావత్తు ఆచరింపబద్ధులమై యున్నాము (2-3). మనము ధర్మశాస్త్రము వలన నీతిమంతులముగా తీర్చబడగోరుచున్న యెడల కృపలో నుండి తొలిగిపోయి యున్నాము (4వ) ధర్మశాస్త్రము వలన నీతిమంతులుగా తీర్చబడువారు క్రీస్తులో నుండి బొత్తిగా వేరుచేయబడియున్నారు (4వ). యేసుక్రీస్తు నందు సున్నతి పొందుట యందేమి. పొందకపోవుట యందేమీ ఏమియులేదు. గానిప్రేమ వలన కార్యసాధకమగు విశ్వాసమే ప్రయోజనకరము (6వ) సున్నతి పొందవలెనని పౌలు ప్రకటించుట మానివేసాడు. అంటే మోషే ధర్మశాస్త్రము అనుసరించాలని అతడు ప్రకటించుట మానివేసాడు. అందు వలనే యూదులు అతని హింసించుచున్నారని పౌలు వాదించాడు (11వ) ధర్మశాస్త్రమంతయు నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించుమను మాటలో సంపూర్ణమైయున్నది (14వ) మనము ఆత్మచేత నడిపింపబడిన యెడల ధర్మశాస్త్రము క్రిందనున్న వారము కాదు (18వ). ఆత్మఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచి తనము విశ్వాసము,



సాత్వికము, ఆశానిగ్రహము (22-23(, ఇట్టి వాటికి విరోధమైన చట్టము ఏదియు లేదు. క్రీస్తునందు క్రొత్త సృష్టి పొందుటయే గాని, సున్నతి పొందుటయందేమియు లేదు, పొందకపోవుట యందే లేదు. (6:15. సున్నతి పొందవలెనని బలవంతము చేయువారు. సయితము ధర్మశాస్త్రము ననుసరించుట లేదు (13వ) సరిగదా వారు శరీరాకారమును బట్టి అతిశయపడుచున్నారు (6:12). యేసుక్రీస్తు సిలువ యందు తప్ప మరిదేనియందు అతిశయించుటను పౌలు ఖండించెను (6:14).

ఎఫెసీ 2:11-19.

1. అన్యజనులు ఇశ్రాయేలుతో సహ పౌరులుగాక పరజనులై యుండిరి (2:12).
2. వారు దేవుని వాగ్దాన నిబంధనలు లేనివారు
3. వారు మునుపు దూరస్థులుగాని ఇప్పుడు క్రీస్తురక్తము వలన సమీపస్థులైయున్నారు (13వ)
4. యూదులకును, అన్యజనులకు క్రీస్తు సమాధానమై యున్నాడు (14వ). ఆయన యూదులను, అన్యజనులను ఏకము చేసెను. వారిద్దరిమధ్యగోడను ఆయన పడగొట్టెను. ఈ మధ్యగోడ అనగా విది రూపకమైన ఆజ్ఞలువారిద్దరి మధ్యను ద్వేషమును పెంచిన పాతనిబంధన. ధానిని ఆయన శరీరమందు కొట్టివెసెను (14-15). యూదులను అన్యులను తన యందు ఏకముచేయవలెనని, ఈ యిద్దరిని ఒక్క నూతన పురుషునిగా సృష్టించ వలెనని క్రీస్తు అట్లు చేసెను (15వ). యూదులు అన్యజనులు ఒక్కశరీరమై సమాధానము కలిగియున్నారు (16వ). క్రీస్తు సిలువ వలనపూర్వపుద్వేషము సంహరింపబడెను గనుక యూదులకు అన్యజనులకు సమాధన సువార్త ప్రకటింపబడెను (17వ). క్రీస్తు ద్వారా యూదులు, అన్యజనులు తండ్రి సన్నిధికి చేరగలుగు చున్నారు (18వ)కాబట్టి యూదులు, అన్యజనులు ఇక మీదటపరజనులును. పరదేశులును గాక పరిశుద్ధుల ఏక పట్టణస్థులును. దేవుని యింటివారునై యున్నారు (19వ).

**గమనిక :** యూదులకు అన్యజనులకు మధ్యగోడగా నున్న ధర్మశాస్త్రము కొట్టివేయబడకపోతే, ఎత్తివేయబడకపోతే, సంహరింపబడకపోతే, దేవుని పరిశుద్ధ పట్టణంలో సహ పౌరులుగా యుండుటకు వీలుపడదు. గనుక మొదట ఆ మధ్యగోడ వెళ్లిపోవలసివచ్చెను సహపౌరత్వము దాని వెంబడించెను.

కొలస్స 2:14- 17

1. దేవుని వ్రాతరూపకమైన ఆజ్ఞలు గల పత్రము. మేకులతో సిలువకు కొట్టివేయబడెను. దానిమీద చేవ్రాత తుడిచి వేయబడెను. మనకు అడ్డము లేకుండ ఎత్తివేబడెను (2:14).
2. గనుక క్రైస్తవులు ఈ దిగువ విషయములలో తీర్పు తీర్చునెవనికిని అవకాశమియ్య వలదు (16వ), అన్నపానములు, పండుగ,. అమావాస్య, విశ్రాంతి దినము మొ॥నవి.
3. ఇవన్నియు రాబోవు వాటి ఛాయయే గాని నిజస్వరూపము క్రీస్తు (సంఘము)లో యున్నది (17వ).

**గమనిక :** క్రీస్తు ఒకసారి వచ్చేపాడు. ఆయన రెండవసారి రాబోవుచున్నాడు ధర్మశాస్త్రము విధులు కొట్టివేయబడెను. తుడిచివేయబడెను. ఎత్తివేయబడెను. అవి గతించి పోయినవి !!

# BASIC BIBLE COURSE

by Ira Y. Rice Jr

## మానవుని యెడల దేవుని చిత్తములో మూడు యుగములు

## Chtistions are not Governed by the Old Testament-1

### 4వ పాఠము ప్రశ్నాపత్రము

పేరు : ................................. రిఫరెన్సు నెంబరు ........................

అడ్రసు : ................................. మార్కులు : ...............................

................................. Pin : ....................................

1. పదియాజ్ఞల చట్టము ఏజనాంగమున కీయబడెను ?

2. లూకా 5వ అధ్యాయములో పాతక్రొత్త గుడల మాసికలను గూర్చి, పాతక్రొత్త ద్రాక్షాతిత్తులను గూర్చి చెప్పుటలో యేసు పాత నిబంధనను గూర్చి యేమని బోధించెను?

3. రోమా 7వ అధ్యాయము ప్రకారము భర్తబ్రదికి యుండగా భార్య వేరొకని వివాహమాడుట తగునా ?

4. క్రైస్తవుల క్రీస్తుకు "వివాహము" చేయబడిన వారి ?

5. క్రీస్తుకు వివాహము చేయబడినవారైతే, మోషే ధర్మశాస్త్రమునకు కూడా వారు అదే సమయమందు వివాహము చేయబడితిరా ?



6. కానిచో, రోమా 7:4-6 ప్రకారము ధర్మశాస్త్రము విషయమై వారేమైతిరి ?

7. ఏ ధర్మశాస్త్రము ?

8. క్రీస్తు పత్రిక ఎక్కడ వ్రాయబడెను ? రాతిపలకల మీదనా ? లేక హృదయము మీదనా ?

9. మోషే ద్వారా దేవుడిచ్చిన ధర్మశాస్త్రము దేనిమీద వ్రాయబడెను ?

10. క్రైస్తవులు క్రొత్తనిబంధన పరిచారకులా? లేక పాతనిబంధన పరిచారకులా ?

11. చంపునట్టి అక్షరమేది ?

12. ఏది మహిమ గలది?

13. అయితే అత్యధిక మహిమ గలది యేది ?

14. తగ్గిపోవు మహిమ గలదిగా చేయబడినా నిబంధన యేది ?

15. 2కొరింథీ 3:14లో ఏదో ఒకటి క్రీస్తునందు కొట్టివేయబడెనని పౌలుచెప్పెను అది యేది ?

16. గలతీ 4:9లో క్రైస్తవులై యుండియు ధర్మశాస్త్రము ననుసరింప గోరి వారు ఎట్టివారని పౌలు చెప్పెను ?

17. హాగరు అనుదాసి ఏ నిబంధనకు సూచకమైయున్నది ?

18. క్రైస్తవులు దాని కుమారులా ? స్వతంత్రురాలి కుమారులా ?

19. ఎఫెసీ 2:14-15లో విధిరూపకమైన ఆజ్ఞలుగల ధర్మశాస్త్రము క్రీస్తుయేమి చేసెను ?

20. కొలస్స 2:13-15 ప్రకారము పాతనిబంధనను క్రీస్తు యేమేమి చేసెను ?